---

సాకి: అతడు: ఓ మై దిల్ రుబా ...... ఓ మై దిల్ రుబా ....... ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ

పల్లవి:

అతడు: మరీ అంతగా బిడియమైతే ....... మనసు ఆగనంటుంది ....

చిలిపి కనులు కలుసుకుంటే ..... వలపు పొంగి పోతుంది

ఆమె: మరీ అంతగా వెంటబడితే ...... మనసు జిల్లుమంటుంది

కనులు కనులు కలుసుకుంటే ..... తనువు ఝల్లుమంటుంది

చరణం1: అతడు: ఘుమ ఘుమ లాడే నీ రూపం ....... ఒక గులాబి పువ్వై పూచింది

ముక్కున మొలచిన చిరుకోపం ముచ్చటగా విరబూసింది అందుకే నేనంటాను !

ఆమె: ఏమని ?

అతడు: ఆ అలకే నీకు అందమనీ ....... ఆ కులుకే నీకు అందమనీ .....

ప్రియా ........ ప్రియా..........ప్రియా........... మరి .......... మరి........... మరీ...............

||| మరీ అంతగా|||

చరణం2: ఆమె: అల్లన కదలే నా వయసే....... ఒక పిల్ల వాగులా సాగింది ........

కోరిన ప్రియుడే ఎదురైతే ....... అది కులుకుతు పరుగులు తీసింది ....... అందుకే నేనంటాను

అతడు: ఏమని ?

ఆమె: ఆ అలకే నాకు అందమనీ ........ నా వలపే నీకు బంధమనీ ..... ప్రి

యా........ ప్రియా....... ప్రియా....... మరి....... మరి...... మరీ........

ఆమె: ఓ మై దిల్ రుబా ...... ఓ మై దిల్ రుబా .......

ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆ ఆమె: ఆ .......... ఆ..........ఆ............ఆ........

www.telugulyrics.org



Contributed By: Akkinapalli Raghuram